మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు చేయరాదు

నారాయణపేటజిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ యోగేష్‌గౌతమ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ రాజకీయం గాను, కుల,మత,ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాద్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గాన్ని కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్‌ని బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి. అని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కావున ఈ తరహా నేరలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసులు నిరంతరం 24/7 పరిశీలిస్తుంటారని తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీ సూచించారు.

నూతన ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

ఆసుపత్రి సిబ్బందితో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

రాజాపూర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : రాజాపూర్ మండల పరిధిలోని రంగారెడ్డి గూడ గ్రామంలో నూతన ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ప్రారంభించారు. బుధవారం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి నూతన ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్య ఉప కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ అందుబాటులో ఉంటారని వైద్య సిబ్బంది ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

భూత్పూర్‌లో కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే ఆల పిలుపు

భూత్పూర్‌లో కార్యకర్తలు,ముఖ్యనాయకులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

భూత్పూర్,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పిలు పునిచ్చారు.కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి పార్టీ విజయానికి కృషిచేయాలని సూచించారు.బుధవారం భూత్పూర్ పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు,కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ అధికార పార్టీ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని,420హామీలను విస్మరించి ప్రజల్ని మోసం చేసిన మోసపూరిత కాంగ్రెస్ విధానాలను ఎండగట్టి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత బీఆర్ఎస్ ప్రతీ నాయకుడు,కార్యకర్తపై ఉందన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేక చేతులెత్తేసిన విషయం ప్రజలకు వివరించాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతారని,కాంగ్రెస్ పట్ల ప్రజల వ్యతిరేకతను ఓటు బ్యాంకుగా మార్చుకోవాల్సిన బాధ్యత ప్రతీ కార్యకర్తపై ఉందని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు,మాజీ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డితో పాటు నాయకులు సత్తూర్ నారాయణ గౌడ్,మేకల సత్యనారాయణ,రాచూరి చంద్రమౌళి,శ్రీనివాస్‌రెడ్డి,మొల్గర నర్సింహులుగౌడ్,మూష బాలస్వామి,సత్తూర్ అశోక్‌గౌడ్ ఇతర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ కురుమూర్తి స్వామి ఘాట్ రోడ్డు సర్వే

ఘాట్ రోడ్డుపై సర్వే చేస్తున్న అధికారులు

చిన్న చింతకుంట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి గుట్టపై నుంచి ఘాట్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి బుధవారం రూకీ ప్రాజెక్ట్ ఎండి రమణ రావు, ఆర్ అండ్ బి డిఈ సంధ్య తన బృందంతో సర్వే చేపట్టారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా విచ్చేసి కొండపైకి ఘాట్ రోడ్డు నిర్మాణానికి రూ.110కోట్లు మంజూరు చేసింది తెలిసిందే. భక్తులకు ఇబ్బందులు రాకుండా ఈ ఘాట్ రోడ్డు ఎలా పనులు చేపట్టాలి అనేదానిపై అధికారుల బృందం గుట్టపై తదితర పరిసరాలను సర్వే చేశారు. వీరి వెంట దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, పాలక మండల సభ్యులు గోవర్ధన చారి, కమలాకర్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో గ్రామాలకు మహర్దశ

- రూ.3 కోట్ల 9 లక్షలతో నూతన బీటీ రోడ్లు
- ప్రజా పాలనలో పేదలకు సంక్షేమ ఫలాలు
- ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి

బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన ఏడాది పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చెప్పిన మాట ప్రకారం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పాలనను కొనసాగిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్‌రెడ్డి అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండల పరిధిలోని పలు గ్రామాలకు నూతన బిటిరోడ్ల నిర్మాణంకోసం రూ.3కోట్ల 9లక్షల రూపాయలను మంజూరయ్యాయి. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో ప్రతి గ్రామానికి బీటీరోడ్లు వేస్తామని మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారే తప్ప రోడ్లు వేయలేదన్నారు.తెలంగాణ ప్రజలు మోసం చేయడానికి వారు అనేక హామీలు ఇచ్చారే తప్ప ఏఒక్కహామీలను అమలుపరచలేదని ఓట్ల కోసమే రాజకీయాలు చేశారే తప్ప ప్రజల శ్రేయస్సు కోసం ఏ ఒక్క కార్యక్రమం నిర్వహించలేదని ఎద్దేవా చేశారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు ఉండాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఎన్ని ఇబ్బందుల్లోఉన్న చెప్పినమాట ప్రకారం నేడు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. అందులో భాగంగా తిమ్మాజిపేట మండలం గుమ్మకొండ గ్రామపరిధిలో బుడియాతాండకు నూతన బీటి రోడ్డు నిర్మాణం కోసం రూ.76లక్షల 50వేలు,అదే మండలానికి చెందిన లక్ష్మీనాయక్ తండ నుంచి తువ్వబండ,గోరిటతాండ వరకు రూ.76 లక్షల 50 వేలు,సౌమ్యతండా నుండి ఎర్రబిక్య తండాకు రూ.70లక్షలు,పులగిరిరోడ్డు నుండి బోరుగడ్డ తాండాకు రూ.43 లక్షల 50 వేలు, చేనగుల తాండ గ్రామానికి రూ.42 లక్షల 50వేలతో నూతన బీటీరోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలపాలనలో తెలంగాణరాష్ట్రం 20 సంవత్సరాలు వెనక్కి పోయిందన్నారు. నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన ఏడాది కాలంలోనే నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలను కల్పించిందని, 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీ ప్రయాణం, 10 లక్షల ఆరోగ్యశ్రీ, రైతు బంధు, రూ.12 వేల రూపాయలు, రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, దేశంలో తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఏరాష్ట్రంలో లేవన్నారు.ప్రతిపక్ష పార్టీల నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని, రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసే నాయకులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ ఎన్నికలకు సన్నద్ధం కావాలి

మాట్లాడుతున్న కలెక్టర్ సిక్త పట్నాయక్ , హాజరైన అధికారులు

నారాయణపేటటౌన్,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. రిటర్నింగ్ అధికారులు,స్టేజ్ । ।। సహాయ రిటర్నింగ్ అధికారులకు జిల్లా కేంద్రంలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ సింగారంలో బుధవారం మొదటి దశ శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసి, ఆ రోజు నుండే సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేసుకుని, నోటిఫికేషన్ లో స్పష్టంగా వివరాలను పొందుపర్చాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా, వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు. బ్యాలెట్ పేపర్‌లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని, ఓటరు జాబితాలోని పేరును అక్షర క్రమం కోసం పరిగణలోకి తీసుకుంటే ఇబ్బందులు తలెత్తేందుకు ఆస్కారం ఉండదని తెలిపారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి ప్రతి రోజు త్వరితగతిన డైలీ రిపోర్టును పంపించాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ చివరి సమయంలో, విత్ డ్రా సమయాల్లో వీడియో చిత్రీకరణ చేయిస్తే, తగిన ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పక్కాగా జరిగితే, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆర్ఓలు, సహాయ ఆర్ఓలకు కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. ట్రైనీ కలెక్టర్ గరిమనరుల,అదనపుకలెక్టర్ బెన్‌షాలం, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు, ఆర్ఓలు, సహాయ ఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కుదేలైన గ్రామాలు

రేషన్ కార్డులు, ఇళ్ల నిర్మాణాలకు వేలాదిగా దరఖాస్తులు

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణరాష్ట్రంలోని గ్రామాలన్నీ కుదేలయ్యాయనీ,నేడు గ్రామగ్రామాన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం, రేషన్ కార్డుల కోసం వేలాదిగా దరఖాస్తులు ఇస్తున్నారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం నియోజకవర్గ పరిధిలోని గోపాలోపేట, రేవల్లి,ఏదులమండలంలో ఆయన పర్యటించి, బిటీ రహదారుల నిర్మాణాలకు, గ్రామాలలోని ఎస్సీ కాలనీలలో సిసి రహదారుల నిర్మాణాలకు, డ్రైనేజీల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్లు రేషన్ కార్డులు మంజూరు చేసి ఉంటే ప్రజలు ఇంత ఇబ్బందులు పడేవారు కాదని, నేటి ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ గ్రామాన ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మఇండ్లు,పూర్తిస్థాయిలో అందిస్తున్నామని తెలిపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎస్సీ కాలనీలా బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని,

తాడిపర్తి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

ఈ క్రమంలోనే ప్రభుత్వం మంజూరు చేసిన నిధులకు సంబంధించిన అభివృద్ధి పనులకు తాను శంకుస్థాపనలు చేశామన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి మండల ఇన్చార్జ్ సత్య శీలా రెడ్డి, జయపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పర్వతాలు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, ఆయా మండలాల అధికారులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వనపర్తి ఐటి టవర్‌నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

22 కోట్లు మంజూరు చేస్తూ జీఓ జారీ చేసిన ప్రభుత్వందినదినాభివృద్ధి చెందుతున్న వనపర్తి జిల్లా కేంద్రంలో ఐటీటవర్ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు జారీ చేసిందని ఎమ్మెల్యే తూడిమేఘా రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఐటి టవర్ నిర్మాణంతో ఉన్నత చదువులు అభ్యసించిన విద్యార్థులకు స్థానికంగానే ఉపాధి కల్పన జరుగుతోందని ,దేశ విదేశాలకు వనపర్తి కీర్తి తెలియజేసేందుకు ఐటి టవర్ ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. ఐటి టవర్ మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మాత్యులు శ్రీధర్ బాబు, ఇన్చార్జి మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ, జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి కి కృతజ్ఞతలు తెలిపారు.

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

గోపాలోపేట, రేవల్లి, ఏదుల మండలాల పరిధిలోని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పంపిణీ చేశారు.

బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా ఆయా మండలాల పరిధిలోని గ్రామాలలో పర్యటించిన ఆయన లబ్ధిదారులకు గ్రామాలలోనే చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ఇంటి వద్దకే కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను తీసుకొచ్చి అందజేస్తున్నామని లబ్ధిదారులు సకాలంలో ఆయా చెక్కులను వారి ఖాతాలో జమ చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలోఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్య శిలా రెడ్డి, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాడాల పర్వతాలు, జయపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, సుఖేందర్ రెడ్డి ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బి కేర్ ఫుల్

- సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు చేయరాదు
- మితిమీరితే కఠిన చర్యలు

మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: ఇకమీదట ఇష్టారీతిగా సోషల్ మీడియాలో పోస్టులు, రెచ్చగొట్టేలా పోస్టర్లు వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు ఉండనున్నాయి. వాట్సాప్ వేదికల్లో మహబూబ్‌నగర్ జిల్లాలో సామాజిక మాధ్యమాల ద్వారా విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు, దుష్ప్రచారం లేదా ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డి.జానకి హెచ్చరించారు. రాజకీయ,కుల,మత,ప్రాంతీయ వివాదాలకు తావు ఇచ్చేలా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనాపోస్టులు,వీడియోలు,ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించే విధంగా, ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం, షేర్ చేయడం నేరంగా పరిగణించబడుతుందని తెలిపారు. ఒక గ్రూపులో ఇలాంటి పోస్టులు షేర్ అయితే, ఆ గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యుడిగా పరిగణించబడతారని హెచ్చరించారు. ఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు ఎస్పీ గారు వెల్లడించారు. 24/7 నిఘా ఏర్పాటు చేయబడింది మరియు అనుచిత పోస్ట్‌లను ఫార్వర్డ్ చేసిన వారిపైనా కేసులు నమోదు చేయబడతాయన్నారు. కాబట్టి సామాజిక మాధ్యమాలను సమాజానికి మంచిని చేకూర్చే విధంగా మాత్రమే ఉపయోగించుకోవాలని, నిబంధనలను అతిక్రమించే వారి పై కఠిన చర్యలు తప్పవని ఎస్పీ ప్రజలకు సూచించారు.

గ్రామ పంచాయితీ ఎన్నికలకు అధికారులు సిద్ధంగా ఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

గద్వాల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నికల కోసం నియమించిన స్టేజ్ 1, స్టేజ్ 2 ఆర్.ఓలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కీలక సూచనలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలన్నదే తమ ప్రధాన లక్ష్యం అని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తు గానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని 255 గ్రామ పంచాయతీల ఎన్నికల నిర్వహణ బాధ్యతను నిర్వర్తించేందుకు 255 అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. రిటర్నింగ్ అధికారులకు క్రియాశీలక పాత్ర ఉందని, ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల నిర్వహణ చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన హ్యాండ్ బుక్‌లోని నిబంధనలను పూర్తిగా అధ్యయనం చేయాలని, ఏమైనా సందేహాలు ఉంటే మాస్టర్ ట్రైనర్లను సంప్రదించి అవగాహన పెంచుకోవాలన్నారు. సున్నిత ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చట్టం, శాంతి భద్రతలు కాపాడేందుకు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలకోసం అవసరమైన అన్ని సౌకర్యాలు బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, శిక్షణ కార్యక్రమాలు తదితర వాటిని అందించడం జరగుతుందన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ప్రకారం నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించి, సమయపాలన కోసం గోడ గడియారం ఏర్పాటు చేయడంతో పాటు, అభ్యర్థులు, ప్రతిపాదకుల స్థానికతను ఓటరు జాబితా ద్వారా ఖచ్చితంగా నిర్ధారించాలని సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ బాధ్యతలను ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా ప్రామాణికంగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికార యంత్రాంగం సమర్థవంతంగా ఎన్నికల విధులు నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, డీపీఓ శ్యామ్ సుందర్, రిటర్నింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మరో ఏడాది పొడిగించాలి..

సింగిల్ విండో పాలక వర్గాల పదవీ కాలాన్ని

సంవత్సరం పాటు పొడిగించాలని పిఎసిఎస్ చైర్మన్‌ల వినతి

డిసిసిబి చైర్మన్ ఆధ్వర్యంలో సమావేశం

పిఎసిఎస్‌ల చైర్మన్‌ల వినతి

మాట్లాడుతున్న టిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: ఈ నెల 14వ తేదీతో ముగియనున్న ప్రాథమిక వ్యవసాయ సహకారసం ఘాల పదవీకాలాన్ని మరో ఏడాది పాటు పొడి గించాలని బుధవారం జిల్లా కేంద్రంలోని డిసిసిబి ప్రధాన కార్యాలయం సమావేశపు హాల్‌లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పిఎసిఎస్ చైర్మన్లు ప్రభుత్వాన్ని కోరుతూ వినతిపత్రం స

బీటీ రోడ్ల నిర్మాణంతో గ్రామాలకు మహర్దశ

రూ.22.7కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

వెల్దండ,ఫిబ్రవరి12 ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాలకు బీటీ రోడ్ల నిర్మాణంతో మహర్దశ రానుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం వెల్దండ మండల మండల కేంద్రం నుండి కంటోనిపల్లి గ్రామానికి రూ.4.5 కోట్లతో, రాచూర్ గ్రామానికి రూ.5.2 కోట్లతో, పోతేపల్లి, లింగారెడ్డిపల్లి, జూపల్లి గ్రామం వరకు రూ.10.8 కోట్లతో, తిమ్మినోపల్లి గ్రామానికి రూ.2.20 బీటీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గ్రామీణ రోడ్లకు ఏమాత్రం నిధులు మంజూరు చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క సహకారంతో గ్రామీణ ప్రాంతాలకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయడం వల్ల గ్రామాలకు రాకపోకలు సులువు అవుతాయన్నారు. బీటీ రోడ్డు ఏర్పాటుతో గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకెళ్తాయి, మట్టి రోడ్లతో ఇబ్బందులు పడ్డ ప్రజలకు బీటీ రోడ్లు ఏర్పాటుతో ప్రయాణం మరింత సౌకర్యవంతంగా ఏర్పడుతుందన్నారు. గ్రామానికి ప్రయాణ సౌకర్యం మెరుగ్గా ఉన్నప్పుడే ఆ గ్రామాలు అభివృద్ధి చెందుతాయాన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం గ్రామీణ రోడ్లను నిర్మించేందుకు కృషి చేస్తుందన్నారు. మొదటి విడతలో దాదాపు నియోజకవర్గానికి కోట్ల రూపాయల నిధులు వెచ్చించి రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. మిగిలిన వాటిని భవిష్యత్తులో పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీసింగ్, వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్, నాయకులు పర్వత్ రెడ్డి, జంగయ్యయాదవ్, వెంకటయ్య గౌడ్, అలీ, వెంకటయ్య యాదవ్, ఎర్ర శీను, రషీద్, హమీద్, శ్రీనివాస్‌యాదవ్, హరికిషన్ నాయక్, గన్నెల శ్రీనివాస్, డైరెక్టర్ కృష్ణ, మాజీ సర్పంచ్ రామకృష్ణ, రామచంద్రారెడ్డి, నారాయణ, పుల్లయ్య, రమేష్, పురుషోత్తం, వెంకటేష్, నరసింహలతో పాటు తదితరులు ఉన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

జములమ్మ సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు

గద్వాల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : శ్రీశ్రీశ్రీ జములమ్మ, పరుశరాముడు స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి, కృష్ణ మోహన్ రెడ్డి దంపతులు, ఆయన కుమారుడు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గద్వాల జాతర శ్రీ జములమ్మ బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్ అభిలాష్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఎమ్మెల్యే బండ్ల జ్యోతి, కృష్ణమోహన్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా అమ్మవారి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వివిధ ప్రాంతాల నుంచి కర్ణాటక, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ,మహారాష్ట్ర, తమిళనాడు, ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. మూడు నెలలపాటు అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేటి నుంచి ప్రతి మంగళవారం, శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, నిర్వహిస్తూ శుభకార్యాలకు ముందు అమ్మవారికి పూజలు, నైవేద్యాలు, వేసి పనులను ప్రారంభించడం ఇక్కడ భక్తుల సంప్రదాయం అన్నారు. అంతేకాకుండా వర్షాకాల ఆరంభంలో విత్తనాలు వేసి సమయంలో రైతులు అమ్మవారిని కొలిచి విత్తనాలు వేయడం, వారికి మంచి పంటలు పండి అమ్మవారిని అనుగ్రహం ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో శ్రీ జమ్ములమ్మ అమ్మవారి ఆలయం ఒక పుణ్యక్షేత్రం వలె అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తామని తెలిపారు. శ్రీ జమ్ములమ్మ అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర, గద్వాల నియోజకవర్గ ప్రజలందరికీ రైతులకు వ్యవసాయ రంగంలో పాడి పరిశ్రమలు, అన్ని వ్యాపారాలు, దిన దిన అభివృద్ధి చెంది, సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో, నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ఈఓ పురేందర్, మాజీ జెడ్పిటిసి పద్మా వెంకటేశ్వర రెడ్డి, మాజీ చైర్మన్ సతీష్, ఆలయ కమిటీ డైరెక్టర్స్, నాయకులు నాగేంద్ర యాదవ్, నాయకులు కార్యకర్తలు, మహిళాలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి పట్టు వస్త్రాలు తీసుకొని వెళ్తున్న ఎమ్మెల్యే దంపతులు, చైర్మన్

ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో ఆర్‌ఓలదే కీలక పాత్ర

చిన్న పొరపాటుకు తావు ఇవ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలి : అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో ఆర్వోలదే కీలక పాత్ర అని, ఏ చిన్న పొరపాటుకు తావు ఇవ్వొద్దని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణ కోసం ఆర్ఓలు, ఏఆర్ఓలకి ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జెడ్పిటిసి ఎన్నికల కోసం 17 మంది ఆర్వోలు, ఎంపీటీసీ ఎన్నికల కోసం 53 మంది ఆర్ఓలు, మరో 53 మంది ఏఆర్వోలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల నిర్వహణలో నామినేషన్ల ప్రక్రియ నుంచి కౌంటింగ్ వరకు ఆర్ఓలది కీలకపాత్ర ఉంటుందని, ఏ చిన్న పొరపాటుకు తావు ఇవ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అభ్యర్థులు నామినేషన్లు సమర్పించినప్పుడు, సంబంధిత డాక్యుమెంట్లు, వివరాలు అన్నీ సక్రమంగా ఉన్నాయో లేవో చూసుకోవాలన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థికి ప్రతిపాదిత వ్యక్తుల హాజరు, వారి వివరాలు, నామినేషన్ స్థానికత వివరాలు, నామినేషన్ ఫీజు సక్రమంగా తనిఖీ చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో క్లరికల్ పొరపాట్లు జరగకుండా చూసుకోవాలన్నారు. తప్పనిసరిగా, అభ్యర్థుల సమక్షంలోనే స్క్రూటీని నిర్వహించాలని చెప్పారు. ఎన్నికల నిబంధనలన్నిటిని నామినేషన్ల ప్రక్రియలో తూచా తప్పకుండా పాటించాలన్నారు. నామినేషన్ల ప్రక్రియలో కారణం లేకుండా నామినేషన్లను తిరస్కరించడానికి వీలు లేదన్నారు. నామినేషన్లను తిరస్కరించే పక్షంలో తప్పనిసరిగా కారణాలను పేర్కొనాలని సూచించారు. గురువారం పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఆర్వోలకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని, శిక్షణకు వచ్చే వారందరూ సకాలంలో హాజరుకావాలని, లేనిపక్షంలో షోకాజ్ నోటీసులు జారీ చేయబడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్ రెడ్డి , ఏవో భాను ప్రకాష్, ఎన్నికల సిబ్బంది, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఓలు, ఏఆర్ఓలకి ట్రైనర్ల ద్వారా శిక్షణ ఇస్తున్న అదనపు కలెక్టర్

ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రభుత్వ కళాశాలలో చేరండి

పెబ్బేరు,ఫిబ్రవరి12 ప్రభాతవార్త : పెబ్బేరు మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు వెంకటాపూర్, అయ్యవారిపల్లి గ్రామంలో జిల్లా ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం అకాడమిక్ ఇయర్ జూన్‌లో అధికంగా విద్యార్థులను అడ్మిషన్స్ చేయించుటకై ప్రభుత్వ జూనియర్ కళాశాల ఔనత్యాన్ని అక్కడ విద్యార్థిని, విద్యార్థులతో తెలియజేస్తూ మీరు పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించిపై చదువుల కోసం ఇంటర్మీడియట్‌లో మా ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేర్‌లో చేర వలసిందిగా విద్యార్థులకు తెలియజేశారు. మాకళాశాలలో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండి నాణ్యమైన విద్యను అభ్యసించడానికి కావాల్సిన అన్ని వసతులు విశాలమైన క్లాస్ రూమ్స్ ఉన్నాయని అన్ని సౌకర్యాలతో ల్యాబ్స్ ఉన్నాయని పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడు కృష్ణయ్య తెలియజేశారు. ప్రతి సంవత్సరం వనపర్తి జిల్లాల్లో ప్రైవేట్ కళాశాలలకు దీటుగా మంచి మార్కులు మా కళాశాల ఆణిముత్యాలు అయిన విద్యార్థులు సాధిస్తూ వస్తున్నారని ఈ మధ్యకాలంలోనే కలెక్టర్ చేతుల అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు గుర్తింపు సర్టిఫికెట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సిఈసి, హెచ్ఈసి, ఇంగ్లీష్ మీడియంలో, తెలుగు మీడియంలో గ్రూపులు ఉన్నాయని కళాశాలఅధ్యాపకులు తెలియజేశారు. ఈ అడ్మిషన్ డ్రైవ్ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు సి కృష్ణయ్య, జ్ఞానేశ్వర్ రెడ్డి, బి రవీందర్, ఎం నవీన్ కుమార్, ఎండి జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు కళాశాల గురించి తెలియజేస్తున్న అధ్యాపకులు

విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేసిన వైద్యులు

వనపర్తి క్రైమ్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాల మేరకు రాష్ట్రీయ బాల స్వస్థియ కార్యక్రమం (ఆర్.బి.ఎస్.కే) ఎంహెచ్-టి 4టీం ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు కంటి అద్దాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంహెచ్‌టి-4 టీం సిబ్బంది డాక్టర్ రఘు మాట్లాడుతూ కడుకుంట్ల పి.హెచ్.సి, ఘనపురం పి.హెచ్.సి, కామాలోద్దీన్ పూర్ పి.హెచ్.సి ఏరియాలలో ఉండే ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలలో చదువుతున్న 9,10 తరగతులు, ఇంటర్మీడియట్ చదువుతున్న 3000 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించామని కంటి సమస్యలు ఉన్న 210 మంది విద్యార్థులను గుర్తించామని వారికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రత్యేక చొరవతో తన నిధుల నుండి కళ్లద్దాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. మొదటిరోజు ఘనపురం, కమాలుద్దీన్‌పూర్ పీ.హెచ్.సిలపరిధిలోకి వచ్చే స్కూల్, కళాశాలల విద్యార్థులు 56మందికి కళ్లద్దాలు అందజేశామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పరీక్షల సమయంలో కంటి సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు జిల్లాకలెక్టర్‌కు, ఆర్.బి.ఎస్.కే ఎంహెచ్‌టి-4 టీం సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్‌టి-4 సిబ్బంది డాక్టర్ రఘు, ఫార్మసిస్టు శ్రీవిద్య, ఏఎన్ఎం లక్ష్మి, అధ్యాపకులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి అద్దాలు అందజేస్తున్న వైద్యులు

రేడియాలజిస్టును నియమించాలి

(ఐద్వా) ఆధ్వర్యంలో మొదటి రోజు రిలే దీక్షలు

వనపర్తి క్రైమ్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా నిర్వహిస్తున్న దీక్షలకు ప్రారంభంగా జిల్లా సహాయ కార్యదర్శి ఉమా పూలమాల వేసి మద్దతు తెలిపారు. అనంతరం దీక్షలకు మద్దతుగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పరమేశ్వరచారి, సీనియర్ నాయకులు డి కురుమయ్య ,దీక్షలను ఉద్దేశించి మాట్లాడుతూ ఐద్వా చేపడుతున్న దీక్షలకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూన్నామని వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న మాత శిశు సంరక్షణ కేంద్రంలో రేడియాలజిస్ట్ లేనందున గర్భిణీ స్త్రీలు సమస్యలు ఎదుర్కొంటున్నారని ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి స్కానింగ్ చేయించుకోనే పరిస్థితి లేక కడుపులోనే పిండాలుగా ఉన్నటువంటి శిశువులు మరణిస్తూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రేడియాలజిస్ట్ డాక్టర్‌ను నియమించాలని కోరారు. హాస్పిటల్ పరిధిలో అనేక సమస్యలను పరిష్కరించాలని చిన్నపిల్లలకు స్కానింగ్ చేసే పరికరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సందర్భంగా మహిళలు అందరూ దీక్షలను జయప్రదం చేయాలని కోరారు. మద్దతు తెలియజేసిన వారు కెవిపిఎస్ నాయకులు గంధం గట్టన్న, డివైఎఫ్ఐ ఉపాధ్యక్షులు గడ్డిగోపుల మహేష్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ గంధం నాగరాజు, దీక్షలో జిల్లాకార్యదర్శి లక్ష్మి, అధ్యక్షురాలు సాయిలీల, కవిత ,రేణుక, రాణి ,అలివేల, మంజుల, పార్వతి ,ఉమా తదితరులు పాల్గొన్నారు.

దీక్షకు మద్దతు తెలుపుతున్న సిపిఎం నాయకులు

గురుకుల పాఠశాలలకు మటన్ సరఫరాకు దరఖాస్థులు

గద్వాల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు మటన్ సరఫరా చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి యం.పి. రమేశ్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి, జిల్లాలోని మైనారిటీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు మటన్ సరఫరా చేయుటకు అర్హులైన సరఫర దారుల నుండి సీల్డు వేసిన దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయని తెలిపారు. దరఖాస్తుదారులు లైసెన్స్ పొందిన వారు ఉండాలని, కనీసం మూడు సంవత్సరాల సరఫరా అనుభవం కలిగి ఉండాలన్నారు. దరఖాస్తులు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ కార్యాలయం, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము (డిఓసి), జోగుళాంబ గద్వాల నుండి పొందవచ్చని తెలిపారు. దరఖాస్తులు ఫిబ్రవరి 13 నుండి 15 వరకు స్వీకరించి, ఫిబ్రవరి 17న అధికారికంగా ఓపెన్ చేసి అర్హులుకు సమాచారం అందజేస్తారు. ఈ అవకాశాన్ని ఆసక్తిగల సరఫరాదారులు సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాల కోసం 7013032567 నెంబర్‌ను సంప్రదించగలరని తెలిపారు.

దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలి

జిల్లా అధ్యక్షుడు లక్ష్మికాంతాచార్యులు డిమాండ్

ఆత్మకూరు,ఫిబ్రవరి12 ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపినటు వంటి చిలుకూరి బాలాజీ దేవాలయ అర్చకులు రంగరాజన్‌పై దాడికి పాల్పడ్డ వారిని ఫాస్ట్‌ట్రాక్ కొట్టు ద్వారా కఠినంగా శిక్షించాలని ధూప దీప నైవేద్య వనపర్తి జిల్లా సంఘం అధ్యక్షులు లక్ష్మికాంతాచార్యులు ప్రధాన కార్యదర్శి మూలమల్ల జోషి తదితరులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు బుధవారం రోజు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రంగరాజన్‌కు మద్దతుగా వెళ్లేందుకు జై జై అర్చకనినాదంతో ప్రయత్నించగా ప్రభుత్వం కొంతమందికి మాత్రమే అనుమతి లభించిందని తద్వారా వనపర్తి జిల్లా సంఘం తరఫున రంగరాజన్ స్వగృహానికి వెళ్లి వారికి సంఘీభావం ప్రకటించడం జరిగిందని వారు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన ఆలయాలలో అర్చకులుగా పనిచేస్తున్న వారికి ప్రభుత్వం తక్షణమే భద్రత కల్పించాలని రంగరాజన్‌పై దాడికి పాల్పడ్డవారిని గుర్తించినప్పటికీ శిక్షించడంలో ఆలస్యం చేయడం తగదని వారు ఈసందర్భంగా పేర్కొ న్నారు. చిలుకూరిబాలాజీ ప్రధానార్చకులు రంగరాజన్న కలిసిన వారిలో వనపర్తి సంఘం నాయకులు శ్రీహరి జూరాల రవి తదితరులతో పాటుగా పలువురు అర్చకులు పాల్గొనట్లుగా వారు తెలిపారు.

రంగరాజన్‌ను కలిసి సంఘీభావం ప్రకటిస్తున్న నాయకులు

జడ్చర్లలో ఇద్దరు ఎస్ఐల బదిలీలు

జడ్చర్ల,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: జడ్చర్ల నియోజకవర్గంలో ఇద్దరు ఎస్సైలనులను బదిలి చేస్తూ జోగులాంబ జోన్7 డిఐజి ఎల్.ఏస్.చౌహాన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాజాపూర్ ఎస్సైగా బాధ్యతలు చేపడుతున్న కేతవత్ రవిను విఆర్ మహబూబ్‌నగర్‌కు బదిలీ చేయగా ఎం.శివానంద్, ఎస్సై 1 జడ్చర్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో జడ్చర్ల ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఎం శివనంద్ ను రాజపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా బదిలీ అయ్యారు. రాజపూర్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రవి మండలంలో సంవత్సరం పాటు కూడా విధులు నిర్వహించక ముందే మహబూబ్‌నగర్ విఆర్ కు బదిలీ కావడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. కాగా ఒక్కరోజు ముందే జడ్చర్ల పట్టణ సీఐ ఆదిరెడ్డిని బదిలీ చేసి కమలాకర్‌ను నూతన సీఐగా నియమించారు. మొన్న రాత్రికి రాత్రే సిఐ, ఒకే రోజు ఇద్దరూ ఎస్సైలు బదిలీ కావడంతో జడ్చర్లలో చర్చనీయాంశమైంది. ఇదిలా ఉండగా ఇసుక వ్యవహారంలోనే పోలీసుల బదిలీలు జరుగుతున్నట్లు సమాచారం.

ఘనంగా వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం

మద్దూర్,ఫిబ్రవరి12 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా మద్దూరు మండల ప రిధిలోని నంది పాడు గ్రామం లో బుధవారం మాఘ పౌర్ణ మి పురస్కరిం చు కొని వెంక టేశ్వర స్వామి దేవాలయంలో లక్ష్మి వేంకటేశ్వర స్వామి కళ్యాణో త్సవాన్ని గ్రామస్థులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానంకార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జిల్లా మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండి సలీం, శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ మహిళ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళడిగ్రీకళాశాల అటానమస్‌లో శ్రీకార్తికేయ సెక్యూరిటీ సర్వీస్ సహకారంతో కళాశాల తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్, ప్లేస్మెంట్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం జాబ్‌మేళా నిర్వహించారు. ఇందులో భాగంగా 170మంది అభ్యర్థులు పాల్గొనగా 20 మంది ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులను ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.రాజేంద్రప్రసాద్, టీఎస్‌కేసి కోఆర్డినేటర్ డా.హరిబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, టిఎస్ కేసి కమిటీ మెంబర్స్, టిఎస్ కేటిఎస్ కేసి మెంటర్ పి స్వరూప పాల్గొన్నారు.

వెల్దండలో సయ్యద్ ఖాజా జిందాషా వలి దర్గా ఉత్సవాలు

వెల్దండ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: వెల్దండ మండల కేంద్రంలోని సయ్యద్ ఖాజా జిందా షా వలి దర్గా ఉత్సవాలు గురువారం గందోత్సవంతో ప్రారంభమవుతాయని నిర్వాహకులు బుధవారం తెలిపారు. 14 శుక్రవారం దీపారాధన ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు దర్గా ముజఫర్ కమిటీ కార్య నిర్వాహకులు మహమ్మద్ శంషుద్దీన్, మహమ్మద్ ఇలియాజ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతిసంవత్సరం జిందాషావలి దర్గా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఉత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరవుతారని, ఈ సంవత్సరం కూడా దర్గా ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఫరీదు, సాధిక్ తదితరులు ఉన్నారు.

ఘనంగా యూనియన్ ప్లాటినం వేడుకలు

వెల్దండ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: 1104 ఎలక్ట్రిసిటీ కార్మికుల యూనియన్ ఆవిర్భావ 75 వసంతాల ప్లాటినం జూబ్లీ వేడుకలను బుధవారం వెల్దండ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సబ్‌స్టేషన్ వద్ద సెక్షన్ లీడర్ బంగారి యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పట్ల ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ కార్మికుల శ్రేయస్సు కోసం పనిచేస్తున్న సంఘం 75 వసంతాలు పూర్తి చేసుకోవడం సంతోషదాయకమన్నారు. ఇన్నేళ్లుగా కార్మికుల సమస్యల పరిష్కారం, కార్మికుల ఐక్యత కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి తిరుపతయ్య, సబ్ డివిజన్ కార్యదర్శి ప్రవీణ్, 1104 యూనియన్ అధ్యక్షులు నర్సిరెడ్డి, కార్యదర్శి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్, కార్యదర్శి కళ్యాణ్, యూనియన్ నాయకులు దయాకర్, నాగేంద్ర, పురుషోత్తం, మాధవరు, లష్కర్, లాల్‌సింగ్, రామకృష్ణ, శ్రీనివాసులు, కృష్ణ, గిరి తదితరులు ఉన్నారు.

మరో ఏడాది పాడిగించాలి..

మొదటి పేజీ తరువాయి భాగం..

కొనసాగిస్తూ ఎన్నికలు నిర్వహించే పద్ధతి ఉంది. 1982 సంవత్సరంలో మాత్రం సొసైటీల పదవీ కాల గడువు ముగిసిన వెంటనే సహకార శాఖకు సంబంధించిన అధికారులను పర్సన్ ఇన్చార్జిలుగా నియమించడం, వారి పర్యవేక్షణ లోపం వల్ల సహకార సంఘాల్లో అవినీతి అక్రమాలు జరిగి సొసైటీల ఉనికికే ముప్పు వాటిల్లింది. దీనివల్ల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా నాటి నుంచి ఏ ప్రభుత్వాలు సహకార సంఘాలకు అధికారులను పర్సన్ ఇంఛార్జిలుగా నియమించే సంప్రదాయాన్ని దూరం పెట్టి అప్పటికే ఉన్న పాలకవర్గాలను కొనసాగించే పద్ధతిని అవలంబించాయి. గత ఐదు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 9 డిసిసిబి బ్యాంకులలో రైతులకు అన్ని రకాలుగా అండగా ఉండటంతో పాటు వాణిజ్యపరంగా మంచి అభివృద్ధి సాధించాయని తెలిపారు. అందుకే అధికారుల ఇంఛార్జి పాలనలో కొనసాగే కంటే ఉన్న పాలక వర్గాలనే కొనసాగించాలని కోరుతూ అన్ని జిల్లా ఉమ్మడి జిల్లాల్లోని డిసిసిబి అధ్యక్షుల అధ్యక్షతన సమావేశం నిర్వహించి వినతి పత్రాలు అందించాలని రాష్ట్రంలోని ఉమ్మడి డిసిసిబి అధ్యక్షుల నిర్ణయంలో భాగంగానే ఈ సమావేశం నిర్వహించినట్లు చైర్మన్లు తెలిపారు. ప్రస్తుతం ఒక పాలమూరు జిల్లాలోనే కాకుండా అన్ని ఉమ్మడి జిల్లా కేంద్రాల డిసిసిబి బ్యాంకులో వాటి పర్యవేక్షణలో పనిచేసే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు తమ సొసైటీల అభివృద్ధికి సంపూర్ణంగా సేవలు చేస్తున్నందున పిఎసిఎస్ చైర్మన్ల నేతృత్వంలోని పాలక వర్గాలనే కొనసాగించాలని ఉమ్మడి పాలమూరు జిల్లా పిఎసిఎస్ చైర్మన్ల ఫోరం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతుల మధుసూదన్ రెడ్డి, పాలెం సుదర్శన్ గౌడ్ లు ఆకాంక్షించారు.

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ మండల అధ్యక్షుడిగా బి.సిద్దయ్య

మల్దకల్,ఫిబ్రవరి12 ప్రభాతవార్త: సమాచారహక్కు చట్టం సాధనకమిటీ జోగులాంబ గద్వాలజిల్లా మల్దకల్ మండల అధ్యక్షులుగా బి.సిద్దయ్య ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఈడిగ మహేష్ గౌడ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈడిగ మహేష్‌గౌడ్ బి.సిద్దయ్యకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిద్దయ్య మాట్లాడు తూ తనపై నమ్మకంతో గద్వాల జిల్లా మల్దకల్ మండల అధ్యక్షులుగా నియమించిన

అపార్ ఐడిల నమోదు వేగవంతం చేయాలి

● గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల, ఫిబ్రవరి12, ప్రభాతవార్త: అపార్ ఐడీల నమోదు, పీ.యం.శ్రీ పనులను వేగవంతంగా పూర్తి చేయాలనీ, నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రధాన ఉపాధ్యాయులపై చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ హెచ్చరించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ నుండి జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాధికారులు, హెడ్మాస్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీ.యం.శ్రీ పనులను సంబంధించిన నిధులను నిబంధనల మేరకు ఖర్చు పెట్టాలని ఆదే విధంగా అపార్ నమోదులో రాష్టము లోనే వెనుకబడిన జోగులాంబ గద్వాల జిల్లాగాఉందని, కేంద్ర ప్రభుత్వం ఆధార్ కార్డు తరహాలో ఆపార్ అపార్ ఐడి (ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ తీసుకువచ్చిందని, ఇది విద్యార్థులకు ఆధార్,పాన్ కార్డులాగా ముఖ్యమైన పత్రంగా ఉపయోగపడనుందని, ప్రతి విద్యార్థికి పాఠశాలలు, కళాశాలలు ఈ కార్డును జారీ చేయాల్సి ఉందన్నారు. ఇందుకు గాను పాఠశాలల్లోని విద్యార్థులను మూడు విభాగాలుగా చేసుకోవాలని సూచించారు. మొదటి విభాగం లో... విద్యార్థి యొక్క పూర్తి వివరాలు సక్రమంగా ఉంటే అపార్ జనరేషన్‌కు ఏ ఇబ్బంది లేని పిల్లల లిస్ట్ తయారుచేసుకొని పేరెంట్ ఆమోదం ఫారంలొ వారికి అపార్ జనరేట్ చేయాలన్నారు. రెండవ విభాగం లో... విద్యార్థుల ఆధార్ కార్డులోని వివరాల ప్రకారం పాఠశాలలో గల అడ్మిషన్ రికార్డు, ఆన్ లైన్ లో ఉడైస్ వెబ్ సైట్ లో విద్యార్థి యొక్క పేరెంట్ డిక్లరేషన్ ప్రకారం మార్పులు చేసి అపార్ జనరేట్ చేయాలన్నారు. ఇందుకు గాను అడ్మిషన్ రికార్డులో కరెక్షన్ లను సి,డిఎస్ఈ జారీ చేసిన ఉత్తర్వుల ఆధారంగా ఉడైస్‌లో ఎస్03 ఫారంతో ఎంఆర్సీ నందు మండల విద్యాధికారుల ద్వారా అప్డేట్ చేయించాలి. ఆ తరువాత విద్యార్థికి అపార్ జనరేట్ చేయాలి. ఇందుకు సంబందించిన ఉత్తర్వులు, పేరెంట్ డిక్లరేషన్ ఫారం, కాన్సెంట్ ఫారంలను అన్ని హెచ్ఎం గ్రూప్స్‌లో షేర్ చేయడం జరిగినదన్నారు. మూడవ విభాగంలోని... విద్యార్థుల అడ్మిషన్ రికార్డు, ఉడైస్ వివరాలతో ఆధార్ మ్యాచ్ కానీ పిల్లలు, ఆధార్ ప్రకారం రికార్డుల ప్రకారం ఆధార్ కార్డులను సవరించిన తరువాత అపార్ జనరేట్ చేయాలన్నారు.అందరు ప్రధానోపాధ్యాయులు ఈ విషయంలో తక్షణ చర్యలు చేపట్టి జిల్లాలోలోని అందరు విద్యార్థులకు అపార్ జనరేట్ చేయాలనీ, లక్ష్యం మేరకు నమోదు చేయని ప్రధాన ఉపాధ్యాయులకు మెమో జారీచేయాలని జిల్లా విద్యాధికారికి కలెక్టర్ ఆదేశించారు.

ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుల నిర్లక్ష్యం

● బాలుని గదిలో ఉంచి తాళం వేసిన వైనం

● నిర్లక్ష్యం వహించినవారిపై చర్యలు తీసుకోవాలంటున్న గ్రామస్తులు

శాయిన్ పేట ప్రాథమికోన్నత పాఠశాలలో బాలుని గదిలో ఉంచి తాళం వేసిన ఉపాధ్యాయులు

లింగాల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: మండల పరిధిలోని శాయిన్ పేట గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఓ బాలుని తరగతి గదిలో ఉంచి తాళం వేసి వెళ్లిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. బాలుడి తండ్రి మల్లేష్ తెలిపిన వివరాల ప్రకారం శరత్ అనే బాలుడుపాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్నాడని తెలిపారు. ఉదయం పాఠశాలకు వెళ్ళిన బాలుడు సాయంత్రం 4 గం.లు దాటిన తరువాత ఇంటికి రాకపోవడంతో కంగారు పడిన బాలుని తండ్రి పాఠశాలకు వెళ్లి చూడగా కనిపించక పోవడంతో పాఠశాల ఆవరణలో వెతికినా కన్పించలేదని చివరకు పాఠశాల కిటికీ తెరిచి ఉండగా కిటికీలో నుంచి చూడగా గదిలో నిద్రిస్తూ కనిపించాడని తెలిపారు. చేసేదేమి లేక గది తాళం పగలగొట్టి బాలుని బయటకు తీశామని బాలుని వాపోయారు. పాఠశాల గదుల్లో బాలుని చూడకుండా తరగతి గదులకు, పాఠశాల గేట్‌కు తాళం వేసి వెళ్ళడంతో ఇలాంటి సంఘటన జరిగిందని వాపోయారు. ఈ సంఘటనపై ఉపాధ్యాయుల నిర్లక్ష్యం కల్పిస్తుందని, బాలుని విషయంలో పాఠశాల నిర్వహణపై నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆరోపించారు.

షాపింగ్ కాంప్లెక్స్ రీ టెండర్ విజయవంతం

వేలం పాటలో పాల్గొన్న అధికారులు

మహ్మదాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: మహ్మదాబాద్ మండల కేంద్రంలో గత కొన్ని నెలల నుండి స్కూల్ షాపింగ్ కాంప్లెక్స్ విషయంలో జరుగుతున్న గొడవలు అందరికీ తెలిసిన విషయమే. అయితే ఈ విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో కలెక్టర్ ఈ విషయంపై దృష్టి పెట్టి ఆమె ఆదేశాల ప్రకారం కమిటీ చేసి షాపింగ్ కాంప్లెక్స్ రీ టెండర్ విధించాలని చెప్పడంతో షాపింగ్ కాంప్లెక్స్ కమిటీ టెండర్ లో పాల్గొనే వ్యక్తి స్థానికుడై ఉండాలి, ఇంట్లో ఉద్యోగం ఉన్నవారు, ప్రధాన రోడ్డుకు షెటర్ కలిగి ఉండరాదు, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వ్యక్తులైతే స్థానికంగా రేషన్ కార్డు, ఓటర్ కార్డు కలిగి ఉండాలి, షట్టర్ పొందినవారు వారి కుటుంబ సభ్యులు మాత్రమే షాప్ నడిపించాలి, మధ్యలో వారి వ్యక్తిగత పరిస్థితుల వలన, ఆర్థిక పరిస్థితుల వలన షాప్ నడిపించని యెడల ఆ షాప్‌ని బినామీ రూపంలో ఇతరులకు ఇవ్వకుండా స్కూల్ షాపింగ్ కమిటీకి అప్పజెప్పాలి తదితర నిబంధనలను టెండర్ లో పాల్గొనుప్రజలకు తెలియజేసి అందరి ఒప్పందం ప్రకారం 28 షటర్లు టెండర్ వేయడం జరిగింది. 28 షటర్లకు గాను దాదాపు 60 మంది పోటీ పడగా ఒక్క కోటి 87 లక్షల 85వేల ఆదాయం వచ్చినట్లు మహమ్మదాబాద్ తహసిల్దార్ తిరుపతయ్య తెలిపారు. ఈ వేలం పాటలో అధికారులు ఎంఈఓ రాజు నాయక్, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ మంత్రిని నియమించాలి : పిడిఎస్‌యు

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి12 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియ మించాలని పిడిఎస్‌యు నాయకులు డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పిడిఎస్‌యు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.భాస్కర్, పిడిఎస్‌యు రాష్ట్రసహాయ కార్యదర్శి ఎస్.సాయికుమార్‌లు మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడి రెండు సంవత్సరాల కాలం గడుస్తున్న నేటి వరకు విద్యాశాఖ మంత్రి నియమించకుండా కాలయాపన చేయడం రాష్ట్రంలో విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం అయిందన్నారు.విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తామని అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ విద్యారంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసింది అని అన్నారు. అట్లాగే పేద విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయకుండా కాలయాపన చేయడం వల్ల విద్యార్థులుకళాశాల యాజమాన్యాల ద్వారా అనేకరకాల ఇబ్బందులు ఎదురుకుంటున్నారు వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రియాంబర్స్‌మెంట్ విడుదల చేయాలని అన్నారు. పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు మారుతి, జిల్లా నాయకులు చంద్రశేఖర్, బన్నీ, శివలు పాల్గొన్నారు.

ఘనంగా వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలు

ఆలయ అభివృద్ధికి విరాళం అందజేస్తున్న దృశ్యం

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: దామరగిద్ద మండలం బాపన్ పల్లి గ్రామ శివారులో కొలువుదీరిన వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలు బుధవారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఉదయం జల్దిబిందె కార్యక్రమం, మధ్యాహ్నం స్వామివారి కల్యాణోత్సవం, రాత్రి రథోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా జరుపుకున్నారు. జాతర ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కోసం దామరగిద్ద మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కావలిమొగులప్ప రూ.5 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో డైరెక్టర్ నర్సింలు, మాజీ ఎంపిటిసి శేఖర్, ఉపసర్పంచ్ హనుమంతు, చంద్రప్పతో పాటు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కరాటే పోటీల కరపత్రాలు విడుదల

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 16న జరిగే జాతీయ స్థాయి కరాటేఅండ్ కుంగ్ ఫూ పోటీలకు సంబంధించిన కరపత్రాలను బుధవారం ఎమ్మెల్యే పర్ణికరెడ్డి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగే కరాటే పోటీల్లో 11 రాష్ట్రాల నుంచి కరాటే, కుంగ్ ఫూ విద్యార్థులు రానున్నట్లు కరాటే వ్యవస్థాపకులు సిహాన్ సలాంబిన్ ఉమర్ తెలిపారు. కరాటే పోటీలకు ముఖ్య అతిథులుగా తప్పనిసరిగా రావాలని ఎమ్మెల్యేను ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. కరపత్రం విడుదల చేసిన వారిలో అంజన్ ప్రసాద్, అబ్దుల్ సలాం, చీఫ్ ఎగ్జామినర్ అంబ్రెష్, మహమ్మద్, సలీం, అశోక్, తాయప్ప, ధర్మేంద్ర, అనిల్ శివకుమార్, మోహియుద్దీన్, నవీన్, శ్రీనివాసులు, అక్షర, సూర్య వెన్నెల పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది

గిరిజన ఆకాంక్షలు నెరవేర్చే బాధ్యత ప్రజా ప్రభుత్వానిది : ఎమ్మెల్యే డా. కూచుకుల్ల రాజేష్‌రెడ్డి

బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

బిజినేపల్లి, ఫిబ్రవరి12 ప్రభాతవార్త: ఈ దేశ ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకున్న చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వాలదని, గిరిజన తెగల ఆకాంక్షల నెరవేర్చే బాధ్యత ప్రజా ప్రభుత్వానిదని ఎమ్మెల్యే డా.కూచుకుల్ల రాజేష్‌రెడ్డి అన్నారు. మంగనూర్ గ్రామం నుండి ఉడుగులకుంట తండా వరకు రూ.3.73 కోట్లతో బిటి రోడ్డు పనులకు ఉడుగుల కుంట గ్రామంలో ఎమ్మెల్యే శంకుస్థాపన భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలతో పాటు తండాలకు మారుమూల గిరిజన గోడలకు రోడ్లు వేసి ఆ ప్రాంతాలు అభివృద్ధి జరిగేలా చూస్తామన్నారు. ఇందిరమ్మ పాలన ప్రజా ప్రభుత్వానిదని ప్రతి ఒక్కరి ప్రభుత్వమని స్వేచ్ఛకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుందన్నారు.ఆరోగ్యశ్రీలో 163 చికిత్సలు చేర్చి ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకుండా చూడడం మా బాధ్యత అన్నారు. రూ. 500కే వంట గ్యాస్ సిలిండర్, రైతన్నలకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతితో పేదలఇంట వెలుగులు, ధరణి సమస్యలకు పరిష్కారం, విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు, ఇందిరా మహిళా శక్తి పథకం, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ సుఖ శాంతులతో శోభిల్లే విధంగా ప్రజా ప్రభుత్వం పాలన అందిస్తుందని వివరించారు. ప్రతిపక్ష పార్టీల మాయమాటలు నమ్మకుండా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసేలా పార్టీ కార్యకర్తలు పనిచేయాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లో విస్తృత ప్రచారం చేసి మెజారిటీ అభ్యర్థులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ వెంకటస్వామి, మాజీ సర్పంచులు అమృత్‌రెడ్డి, తిరుపతయ్య, కాట్రావత్ చందులాల్, మిద్దె రాములు,శ్రీనివాస్ రెడ్డి,పాండు నాయక్, హరీశ్వర్ రెడ్డి, చంద్రగౌడ్, మాన్యనాయక్, రాంచందర్, మోహన్ రెడ్డి, మల్లేష్‌యాదవ్, నగేష్, కత్తె ఈశ్వర్, రాంచందర్ నాయక్, వాల్యనాయక్,గోవిందనాయక్, శ్రీనివాస్‌గౌడ్, పూల్యా నాయక్, కృష్ణానాయక్, వెంకటస్వామి, లక్ష్మయ్యగౌడ్, తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో దృఢంగా ఉండాలి

బాలికల విద్యను బలోపేతం చేయడమే కేజీబీవీ లక్ష్యం : పర్యవేక్షణ అధికారిణి శోభారాణి

ఉప్పునుంతల, ఫిబ్రవరి12 ప్రభాతవార్త: బాలికల విద్యను బలోపేతం చేయడమే కేజీబీవీ లక్ష్యమమని ,అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు, సిబ్బంది పని చేయాలని జిల్లా కేజీబీవీల పర్యవేక్షణ అధికారిణి శోభారాణి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆమె పరిశీలించారు. విద్యార్థినిలకు అందుతున్న బోధనా విధానాన్ని మెన్‌ను పరిశీలించారు.అంతకు ముందు విద్యార్థినీల ,ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు అందుతున్న ఆహార పదార్థాలను మెను ప్రకారంగా అందుతున్నాయా లేదా అని స్వయంగా పరిశీలించారు. స్టోర్ రూంను పరిశీలించి స్టాక్ వివరాలను అడిగితెలుసుకున్నారు. కూరగాయలు,పప్పు దినుసులు, నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. కేజీబీవీ విద్యార్థినీలతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరివేక్షణ అధికారిణి శోభారాణి మాట్లాడుతూ ఉన్నత ,ప్రాథమిక ,కళాశాల స్థాయిలో బోర్డింగ్ సౌకర్యాలతో కూడిన రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా సమాజంలోని వెనుకబడిన సమూహాల బాలికలకు నాణ్యమైన విద్య సాధ్యమయ్యేలా, అందుబాటులో ఉండేలా చేయడమే కేజీబీవీల లక్ష్యమని అన్నారు. విద్యార్థినిల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని నాణ్యమైన మెనూ అందించాలని కేజీబీవీ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని తగు సూచనలు, సలహాలు అందించారు. కేజీబీవీ విద్యార్థులతో ముచ్చటిస్తూ, రానున్న ఇంటర్, పదో తరగతి పరీక్షలకు ఆత్మవిశ్వాసంతో హాజరయ్యేలా సిద్ధం కావాలని తెలియజేశారు. వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు ఉత్సాహంతో ముందుకెళ్లాలని సూచించారు. విద్యార్థినీ లకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

జడ్చర్ల తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీసీ నాయకులు

జడ్చర్ల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: స్థానిక సంస్థల ఎన్నికలలో చట్టబద్ధతతో కూడిన 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ జాగృతి సేన ఆధ్వర్యంలో జడ్చర్ల తాహసిల్దార్ బ్రహ్మం గౌడ్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిసి జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణయాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి చేపట్టిన సమగ్ర కుల ఆర్థిక గణన తప్పుగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిసి జనాభా లెక్కలపై పునః సమీక్ష చేపట్టాలని, అవసరమైతే మళ్లీ సబ్బండ కులాల గణన చేపట్టి ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థలు ఎన్నికలలో బిసి లకు ప్రభుత్వపరంగా చట్టబద్ధత తో కూడిన 42 శాతం రిజర్వేషన్లను ప్రకటించాకే ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా బిసి జాగృతి సేన ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్నిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి జాగృతి సేన మండలప్రధాన కార్యదర్శి గొడుగు నర్సిములు, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్‌కుమార్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి లింగంపేట్ శేఖర్,జిల్లా నాయకులుగోపాల్, కట్టమురళి పట్టణ అధ్యక్షులు శివరాములు, శివశంకర్, మండలప్రచారకార్యదర్శి రాములు పట్టణప్రధాన కార్యదర్శి వెంకటేష్, మండల సహాయ కార్యదర్శి వెంకటేష్ పాల్గొన్నారు.

రుణమాఫీ కోసం రైతుల నిరసన

గ్రామ పంచాయతీల కూడళ్లలో చేపట్టిన నిరసన కార్యక్రమం

ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో బుధవారం రుణమాఫీ కోసం రైతులు ఆయా గ్రామాలలోని గ్రామ పంచాయతీల కూడళ్లలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన రైతులు మాట్లాడుతూ పదివేల నుండి 2లక్షల లోపు రుణాలు మాఫీ కానీ రైతులు గ్రామాలలో వందల సంఖ్యలో ఉన్నారని చిన్నచిన్న కారణాలు చూపి రైతులకు రుణమాఫీ ఎగ్గొట్టే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని కొంతమంది రైతులు రుణమాఫీ కోసం బ్యాంకులకు రుణాలు కూడా చెల్లించారని, గతవారం రోజులుగా బ్యాంకు అధికారులు ఇండ్ల వద్దకు వచ్చి రుణాలు చెల్లించాలని రైతులను వేధిస్తున్నారని ప్రభుత్వం వెంబడే పట్టించుకుని రుణమాఫీ పొందని రైతులందరికీ రుణమాఫీ చేయాలని కోరారు.

ఎరువుల నిల్వలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

ఇటిక్యాల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: మండల పరిధిలోని కోదండపురం గ్రామంలో బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, మండల వ్యవసాయ అధికారి రవి కుమార్‌తో కలిసి ఎరువుల దుకాణాల్లో నిల్వలను పరిశీలించారు. దుకాణాలలోని ఉన్న ఎరువుల నిలువలు స్టాక్ రిజిస్టర్లు ఈపాస్ మిషన్ నందు ఉన్న ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి సక్రియనాయక్ మాట్లాడుతూ ఈ యాసంగి సీజన్ నందు జిల్లాలో వరి 54.918 ఎకరాలు, మొక్కజొన్న 27,178 ఎకరాలు, మినుములు 4.586 ఎకరాలు, జొన్న 4.686 ఎకరాలు,వేరుశనగ 8070ఎకరాలు,పప్పు సెనగలు 8.945 ఎకరాలు, సాగు చేసే అవకాశం ఉందని అలాగే ఈ పంటలకు ఎరువుల వినియోగం కోసం జిల్లాల్లో యూరియా 16,704 టన్నులు, డిఎపి 817 టన్నులు, పటాస్ 2.363 టన్నులు,కాంప్లెక్స్ ఎరువులు 14.457టన్నులు అన్ని ఎరువుల దుకాణాలలో అలాగే మార్క్‌ఫెడ్ గోదాములలో అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్ వివరించారు.

ఎరువుల నిల్వలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి

నాగర్‌కర్నూల్ అటవీ శాఖ ఆధ్వర్యంలో

విద్యార్థుల విజ్ఞాన యాత్ర

విద్యార్థులకు వివరిస్తున్న అటవీ రేంజ్ అధికారి దేవరాజు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి12 ప్రభాతవార్త: నాగర్ కర్నూల్ అటవీ శాఖ వనదర్శిని కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు విజ్ఞాన యాత్ర నిర్వహించినట్లు అటవీ రేంజ్ అధికారి దేవరాజు తెలిపారు. బుధవారం ఉదయం 60 మంది విద్యార్థులను అటవీ శాఖ ప్రత్యేక బస్సులో మన్ననూరు విహారయాత్ర కేంద్రానికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అటవీ మ్యూజియం సందర్శన నిర్వహించగా, అటవీ సంపద, వన్యప్రాణుల పరిరక్షణ, వృక్ష సంపదను కాపాడుకోవడం, పెంపొందించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం అటవీ విజ్ఞాన కేంద్రంలో గైడ్ శ్వేత ఆధ్వర్యంలో డిజిటల్ మోడ్‌లో విద్యార్థులకు ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. అటవీ శాఖ సఫారీ వాహనం ద్వారా విద్యార్థులు ఫరహాబాద్ వ్యూపాయింట్,ఆక్టోపస్ వ్యూపాయింట్ సందర్శించారు. ఈ సందర్శనలో విద్యార్థులకు అటవీ విభాగం నిర్వహిస్తున్న కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణపైఅవగాహన కల్పించినట్లు నాగర్ కర్నూల్ అటవీ రేంజ్ అధికారి దేవరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య, వైస్ ప్రిన్సిపాల్ వనిత,ఉమెన్ ఎంపవర్మెంట్ అధికారి ఉమాదేవి, అధ్యాపకులు దశరథం, ముజఫర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన తహసీల్దార్‌కు సన్మానం

నూతన తహసీల్దార్‌ను సన్మానిస్తున్న బిఎస్పీ పార్టీ నాయకులు

ఇటిక్యాల, ఫిబ్రవరి12 ప్రభాతవార్త: ఈనెల మొదటి వారంలో జిల్లాలోని తాహసిల్దారుల జిల్లా కలెక్టర్ బదిలీలు చేపట్టగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవోగా పనిచేసిన వీర భద్రప్పను ఇటిక్యాల మండల తహసీల్దార్‌గా బదిలీ చేశారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా బిఎస్పి పార్టీ అధ్యక్షుడు రాంబాబు ఆధ్వర్యంలో మండల బిఎస్పి పార్టీ నాయకులతో కలిసి నూతన తాహసిల్దార్ వీర భద్రప్పను సన్మానించారు. ఈసందర్భంగా వారు వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించే విధంగా చూడాలని తాహసిల్దారును కోరారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ నియోజకవర్గ బిఎస్పి పార్టీ కార్యదర్శి మోహన్,రాజు,నాయకులు భాస్కర్, నాగరాజు, రామకృష్ణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అఖండ భజనలో పెబ్బేరు అయ్యప్ప స్వామి భజన బృందం

భజన కార్యక్రమంలో పాల్గొన్న పెబ్బేరు వాసులు

పెబ్బేరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: పాలమూరు జిల్లా కేంద్రంలోని అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఏర్పాటు చేసిన అఖండ భజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ భజన కార్యక్రమం ప్రత్యేకత ఇంటింటా భజన మన ఇంట్లో భజన కార్యక్రమం "100వ వారం" పురస్కరించుకొని అఖండ భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లా నలుమూలల నుంచి అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని శరణు ఘోషతో, భక్తి కీర్తనలతో పాలమూరులో అయ్యప్ప నామస్మరణం మారుమోగింది.ఈ కార్యక్రమంలో పెబ్బేరు అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులు పాల్గొని రెండు గంటల పాటు భజన కార్యక్రమం చేశారు. ఆ సంస్థ వ్యవస్థాపకులు రాజ్ దేశ్ పాండే గురుస్వామి చేతుల మీదుగా పెబ్బేరు భజన బృందానికి సన్మానం, మెమొంట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలమూరు అయ్యప్ప ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు సీమ నరేందర్, కమిటీ సభ్యులు రమేష్, సంతోష్, పెబ్బేరు అయ్యప్ప స్వామి భజన బృందం సభ్యులు మేకల ఎల్లయ్య, మేకల నాగరాజు, అల్వాల ప్రదీప్ కుమార్, నారాయణ (ఎలక్ట్రికల్), జి.బాలవర్ధన్, బత్తుల అనిల్ కూమార్, కె.వినోద్, టి.రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ పొలిటికల్ జేఏసీ నియోజకవర్గ మండల అధ్యక్షుల నియామకం

ఇటిక్యాల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : అల్లంపూర్ నియోజకవర్గం డిసి పొలిటికల్ జేఏసీ నియోజకవర్గ అధ్యక్షునిగా బీచుపల్లికి చెందిన నాగరాజు ముదిరాజును అలాగే ఎర్రవల్లి మండల బిసి పొలిటికల్ జేఏసీ అధ్యక్షునిగా వీరాపురం గ్రామానికి చెందిన ఈదన్న నాయుడులను నియమిస్తూ బుధవారం బిసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ నియామక పత్రాలను వారికి అందించారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన వారు మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసి వారి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ బీసీల రాజ్యాధికారం కోసం పాటుపడతామని త్వరలోనే నియోజకవర్గ మండలంలోని అన్ని గ్రామాలలో కమిటీలు వేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులను సిద్ధం చేస్తామన్నారు. మాపై నమ్మకం నుంచి బాధ్యత అప్

మాట ఇచ్చిన మరుసటి రోజే మార్కండేయ లిస్ట్ కాలువ పనులు ప్రారంభం

శాయిన్‌పల్లి శివారులో కాలువ పనులను ప్రారంభిస్తున్న రైతులు, నాయకులు

బిజినేపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి మాట ఇచ్చిన మరుసటి రోజే కాలువ పనులు ప్రారంభించి తన గొప్పతనాన్ని చాటాడంటూ రైతులు హర్షం వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ ఎత్తిపోతల పథకంలో చేపట్టిన మార్కండేయ లిఫ్ట్ కాలువల పనులకు బుధవారం మాజీ పీఏసీఎస్ చైర్మన్ వెంకటస్వామి, మాజీ సర్పంచ్ అవంతి శంకర్, హరీష్ రెడ్డి, రైతులు ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. మండలంలోని గంగారం, శాయిన్‌పల్లి, వసురాంతాండ, కీమ్యాతాండల శివారులోని మార్కండేయ లిస్ట్ కాలువల ద్వారా ఎర్రకుంట, ఊర చెరువులను నింపేందుకు కాలువ పనులు మొదలు పెట్టారు. రైతాంగం సాగునీటి కష్టాలు, ప్రత్యక్షంగా పరిశీలించిన ఎమ్మెల్యే ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించారు. బీడువారిన పొలాలకు కృష్ణా జలాలు అందించాలని మాట ఇచ్చిన మాట రోజే పనులు ప్రారంభించడం పట్ల ఆయా గ్రామాల రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించేలా పనులు ప్రారంభం చేయడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు రైతులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వెంకటస్వామి, ప్రేమ్‌లాల్ నాయక్, శివ, రాము, సైదులు, జంత్రునాయక్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి

బిజినేపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని ముందుకు సాగాలని మాజీ సర్పంచ్ అవంతి శంకర్ విద్యార్థులకు ప్రేరణ కల్పించారు. శాయిన్‌పల్లి గ్రామంలో సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు పి. సతీష్ సాగర్ జడ్.పి.హెచ్.ఎస్, ఉన్నత, యుపిఎస్, తాండ ప్రాథ మిక పాఠశాల విద్యార్థులందరికీ 360 బ్యాగులను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన అవంతి శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యానికి చేరాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులుపెద్దబూదుల సతీష్ విద్యార్థులకు బ్యాగు లు పంపిణీ చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ, మాట్లాడుతూ అందరితో ధనం ఉన్న దానం చేసే గుణం ఉండాలన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదిగాక సమాజం మెచ్చే విధంగా సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ యువకులు శివ, రాము, బి.కురుమయ్య, లక్ష్మినారాయణ, బి.సూరి, శంకర్,రాగ నిరంజన్, రాముడు, నాగరాజు,రాము,యాది, పాండు, జంతు పాల్గొన్నారు.

20న మేధో సంపతి హక్కుల పై ఒరియంటేషన్ ప్రోగ్రాం

బ్రోచర్ను ఆవిష్కరిస్తున్న ఈసీ శ్రీనివాస్, అధ్యాపక బృందం

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి12 ప్రభాతవార్త: ఈనెల 20న పాలమూరు విశ్వవిద్యాలయంలో మేదో సంపత్తి హక్కులపై ఒరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం పరిపాలన భవనంలో ఉప కులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్ రిజిస్ట్రార్ ఆచార్య చెన్నప్పతో ఐక్యూ ఏసీ డైరెక్టర్ డా. మధుసూదన్ రెడ్డితో కలిసి ఇంటర్నల్ క్వాలిటీ అస్సూరెన్సు సెల్ (ఐక్యూఏసి) ఆధ్వర్యంలో మేధోసంపతి హక్కులు డిజిటల్ శకం అనే అంశం పై జరిగే ఒరియంటేషన్ ప్రోగ్రాం బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలపై ఏ విధంగా పేటెంట్ హక్కులు నమోదు చేసుకోవచ్చో, అందులో ఎదురయ్యే సవాళ్లు పరిష్కారం మార్గాలకు ఈ ఓరియెంటేషన్ ప్రోగ్రాం ఎంతో ఉపయోగంగా ఉంటుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా డా. శంకర్ రావు ముంజం హాజరుకానున్నారని అన్నారు. కార్యక్రమంలో చైర్మన్ డా. చంద్ర కిరణ్, వైస్ ప్రిన్సిపల్ డా. కృష్ణయ్య, కో కన్వీనర్ డా. మధు మోటమర్రి,ఫార్మసి ప్రిన్సిపల్ రవికాంత్, క్రైటీరియా కోఆర్డినేటర్లు డా. కరుణాకర్ రెడ్డి, డా. శ్రీధర్ రెడ్డి, డా. ఈశ్వర్ కుమార్, గాలన్న పాల్గొన్నారు.

జాతి ఉద్ధారకుడు సంత్ సేవాలాల్ మహారాజ్

గిరిజనులతో మాట్లాడుతున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కిరణ్

బిజినపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: సంత్ సేవాలాల్ మహారాజ్ ఒక సంఘసంస్కర్త అని బంజారాల సంస్కృతి సంప్రదాయాల పరిరక్షకుడు, జాతి ఉద్ధారకుడు సేవాలాల్ మహారాజ్ అని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగన మోని కిరణ్ అన్నారు. గంగా రం పెద్ద తండా గ్రామపంచాయతీ పరిధిలో నిర్మిస్తున్న సంతు సేవాలాల్ మహారాజ్ ఆలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. గంగన మోని కిరణ్ మాట్లాడుతూ భారతదేశంలో సుమారు 10 కోట్లకు పైచిలుకు జనాభా కలిగిన బంజారాలు ఏటా సేవాలాల్ జయంతిని జరుపుకుంటు న్నారని అన్నారు. సేవాలాల్ తన పాటలు రచనల ద్వారా ప్రజలను జాగృతం చేయడానికి అనేక ప్రబోధాలను బోధించాడన్నారు .అందులో ముఖ్యంగా బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేసిన వ్యక్తిగా కొనియాడారు. అందుకే సంత్ సేవాలాల్ ఇతర కులాలవారికి కూడా ఆదర్శమూర్తిగా నిలిచారని చెప్పారు. సేవాలాల్ ప్రజల మూఢవిశ్వాసమైన జంతుబలికి తీవ్ర వ్యతిరేకి, జాతి జాగృతి కోసం ఎంతో హితబోధ చేశాడన్నారు. తన జాతి వారిని బ్రిటిష్ వారి నుంచి, ముస్లిం రాజ్యాల నుండి కాపాడిన ఘనుడు. అందుకే నేడు బంజారా జాతి ఆయనను ఆరాధ్యదైవం, ప్రకృతి ప్రేమికుడు, ఆధ్యాత్మిక గురువుగా కొలుచు కుంటున్నారని అన్నారు.పెద్ద తాండ మాజీ సర్పంచ్ మంగ్లీ, మాజీ ఎంపిటిసి లక్ష్మి గోపినాయక్, హాలియా నాయక్, రామునాయక్, రెడ్యానాయక్, బద్యనాయకు, పాండు నాయక్, మన్య నాయక్, గోపాల్ నాయక్, రవి నాయక్, శంకర్ నాయక్, పాండు నాయక్, బిజినపల్లి నరేందర్ గౌడ్, పర్వతాలు యాదవ్, మంగనూరు సత్యం, వంక వెంకటయ్య, గడ్డపార శివ తదితరులు ఉన్నారు.

సీసీ, మట్టి రోడ్డు పనులు ప్రారంభం

చిన్న చింతకుంట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: మండల కేంద్రంలో ఉపాధి పథకం కింద 9వ వార్డులో మూడు లక్షలు ఆరవ వార్డులో నాలుగు లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను బుధవారం కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రారంభించారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి సొంత నిధులతో మామిళ్ళ రమేష్ వ్యవసాయ పొలం సమీపంలోని కట్ట నుంచి లక్ష్మిదేవిపూర్ వరకు మూడు లక్షల నిధులతో మట్టి రోడ్డు, కురువ శంకరయ్య వ్యవసాయ పొలం నుంచి ఎర్రకాలువ మీదుగా మద్దూరు బీటీ రోడ్డు వరకు రెండు లక్షలతో మట్టి రోడ్డు, మరోచోట రెండు లక్షల నిధులతో మట్టిరోడు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ వ్యవసాయ పొలాలకు వెళ్లే మట్టి రహదారులు గుంతలుగా మారడంతో రైతులు తమ వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని దీని దృష్టిలో ఉంచు కొని మట్టి రోడ్డు పనులకు గాను స్థానిక ఎమ్మెల్యే తన సొంత నిధులతో ఏడు లక్షలు మంజూరు చేశారని అదేవిధంగా గ్రామంలోని ఆయా వార్డులో సిసి రోడ్లకు గాను ఉపాధి హామీ కింద ఏడు లక్షల రూపాయలు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. తన సొంత నిధులను మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నేతలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నాయకులు ప్రతాప్, శేఖర్, వజీర్ బాబు, గంజి బాలరాజ్, సాంసన్, జయరాజ్, కృపాకర్, ఎండి గౌస్, ప్రవీణ్, బాలవర్ధన్, దామోదర్ ,బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

మట్టిరోడ్డు పనులను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నేతలు

కల్వకుర్తిలో 240 మందికి డబుల్ బెడ్ ఇండ్ల పట్టాలు

- ◆ప్రజలను విస్మరించినందుకే కేసీఆర్‌ను ఇంటికి సాగనంపారు
- ◆రాష్ట్రంలో మొదటి డబుల్ బెడ్ రూమ్‌ల పంపిణీ
- ◆రూ.189 కోట్లతో రోడ్లను అభివృద్ధి చేశా
- ◆సీఎం రేవంత్ రెడ్డి ఈ ప్రాంతవాసి కావడం ఇక్కడి ప్రజల అదృష్టం
- ◆కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: పదేళ్లుగా ప్రజలను విస్మరించి నందుకే కేసీఆర్‌ను ప్రజలు ఇంటికి సాగనంపారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు.బుదవారం కల్వకుర్తి పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే కసి రెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు నుంచి డబుల్ బెడ్ రూమ్‌కు కృషి చేసిన గత పాలకులు పంపిణీని సాగదీశారని ఆయన పేర్కొన్నారు. సర్వమత సమ్మేళనంగా కల్వకుర్తిడబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వీరజిల్లుతాయని ఎమ్మెల్యే అన్నారు. త్వరలో ప్రతి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు ఇళ్ళల్లోకి వెళ్లిన వెంటనే ప్రతి ఇంటికి కరెంట్ ఉండాలని కరెంట్ సరఫరాకు 4లక్షల రూపాయలను నేను స్వంతంగా ఇస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని పలు మండలాలలో రోడ్ల అభివృద్ధికి 1089 కోట్ల రూపాయలను ఒకేసారి మంజూరు చేయించాలని కోరుకుంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంత వాసి కావడం కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల అదృష్టమని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో వందల కోట్ల రూపాయల నిధులతో ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు వేయిస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి పేర్కొన్నారు

కేసీఆర్‌కు ముందుచూపు లేకనే డబులు బెడ్ రూం ఇళ్ల పంపిణీ ఆలస్యం:
▸▸ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్

కెసిఆర్ ముందు చూపులేని తనం వల్లే డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ ఆలస్యమైందని రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు ఠాకూర్ బాలాజీ దుయ్యబట్టారు. గత పాలనలో ప్రజాస్వామ్యం కూనీ అయ్యిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తీసుకువచ్చి కుటుంబ పాలనకు తెరలేపారని ఆయన సందర్భంగా ఎద్దేవా చేశారు.నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరగకుండా డబల్ బెడ్ రూముల పంపిణీ చేసిన ఘనత ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అని బాలాసింగ్ పేర్కొన్నారు.

అన్నం పెట్టిన పార్టీని స్థానిక ఎన్నికలలో ఆదరిద్దాం:
▸▸ మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కృషితోనే పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వచ్చాయని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. 4 ఏళ్లుగా అసాంఘిక కార్యకలాపాలు అడ్డగా ఉన్నా ఇళ్లను రూ.2.5 కోట్ల రూపాయలతో అన్ని సౌకర్యాలు కల్పించి లబ్ధిదారులకు అందించేందుకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కృషి ఎనలేనిదని ఆయన పేర్కొన్నారు. రానున్న పంచాయతీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో అన్నం పెట్టిన కాంగ్రెస్స్ పార్టీని ఆదరించి సర్పంచి, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ కౌన్సిలర్‌లను బారు మెజారిటీ తో గెలిపించాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్‌కుమార్‌యాదవ్, పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్, తహసిల్దార్ ఇబ్రహీం,మాజీ కౌన్సిలర్‌లు ఏజాస్,బాలు, రవీందర్, గోరేటి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్‌అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, రాష్ట్ర యుత్ కాంగ్రెస్ కార్యదర్శి కుడుముల చంద్రకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, పల్లేపు కొండల్, నాయకులు గోపాల్, రేష్మ, నాని యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన లబ్ధిదారులు

విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టండి

స్థానిక ఎన్నికల కోసమే శంకుస్థాపనలు, భూమి పూజలు : బిఆర్ఎస్ నాయకులు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి12 ప్రభాతవార్త: పదేళ్లలో అభివృద్ధి చేసిన టిఆర్ఎస్ పార్టీని విమర్శించడం మానుకుని అభివృద్ధిపై ఎమ్మెల్యే మేఘారెడ్డి దృష్టి సారించాలని తాజా మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్ ,మాజీ జెడ్పిటిసి సామ్యా నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో వారు విలేక రుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి పల్లె లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అభివృద్ధి మార్కు కనబడుతుందని మీతో చర్చకు మాజీ మంత్రి రావాల్సిన అవసరం లేదని గ్రామాలలో ప్రజలే స్వయంగా చర్చల్లో పాల్గొం టారని విమర్శించారు స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందడానికి సిసి రోడ్లు డ్రైనేజీలు అంటూ శంకుస్థాపనలు భూమి పూజలు చేస్తూ టెంకాయలు కొట్టి పరిగెడుతున్నారని గ్రామాలలో ప్రజలతో సమా వేశం అయితే ప్రజలే మిమ్మల్ని నిలదీస్తారని అన్నారు. మీరు ఇచ్చిన 420 హామీలలో ఇంతవరకు ఏవి పూర్తిస్థాయిలో అమలు కాలేదని రెండు లక్షల లోపు రుణమాఫీ చేశామని ప్రగల్భాలు పలుకుతున్నా రని, వనపర్తి నియోజకవర్గంలోని ఏడు మండలాలలో 8000 వేలకు పైగామంది రైతులకు రెండులక్షల లోపు రుణమాఫీ కాలేదని వారంతా బుధవారం ఆయా గ్రామాలలో నిరసన తెలపడం జరిగిందన్నారు. కళ్యాణ లక్ష్మి పాత పద్ధతిలోనే లక్ష రూపాయలు ఇస్తున్నారని తులం బంగారం ఎక్కడుందని మహిళలు నిలదీస్తున్న సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా అనేకం జరుగుతున్నయన్నారు. పెన్షన్లు 2000 నుంచి 4 వేలకు పెంచుతామన్నారని ఇంతవరకు దాని ఊసే ఎత్తడం లేదన్నారు. రైతుబంధు ఇస్తామని ఎగ్గొట్టారని రెండెకరాల లోపు వేశారని గత ప్రభుత్వం నెలరోజుల్లోపటనే పూర్తిగా రైతులందరికీ రైతు పెట్టుబడి వేసే వారం అని చెప్పారు. గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని మేము 14 నెలలోనే అభివృద్ధి చేశామని గ్రామాలలో విష ప్రచారం చేస్తున్నారని ప్రజలందరికీ గత ప్రభుత్వంలో చేసిన పనులన్నీ కళ్ళముందే ఉన్నాయని గతంలో మాజీ మంత్రి మంజూ రు చేయించిన పనులను పూర్తిస్థాయిలో చేపట్టి అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. గనప సముద్రము రిజర్వాయర్ గా మార్చి పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయాలని దృఢ సంకల్పంతో మాజీ మంత్రి మంజూరు తీసుకువస్తే రైతులు భూములు నీటి ముంపునకు గురవుతున్నాయనిరిజర్వాయర్ వద్దు చెరువే ముద్దం టూ బ్యానర్లతో ర్యాలీలు నిర్వహించారని మరి ఇప్పుడు మీరు చేపట్టిన పనులు అవి రిజర్వాయర్ లేకపోతే చెరువు పనుల ప్రజలకు రైతులకువివరించాల్సిన అవసరంఉందన్నారు. రిజర్వా యర్ ముంపులో గురయ్యే రైతులకు 20 లక్షల నుంచి 25 లక్షల రూపాయలు నష్టపరిహారం ఎకరాకు ఇప్పిస్తామన్నారని మరి ఇంత వరకు దాని గురించి మాట్లాడడం లేదని విమర్శించారు. ఘణపురం గ్రామంలోకి నీళ్లు రాకుండా బీటీ రోడ్డు నుండి 100 మీటర్ల వరకు కరకట్టను ఏర్పాటు చేస్తామని గత ప్రభుత్వంలో ఎస్టిమేషన్లు చేయించడం జరిగిందని గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన ప్లాన్ ప్రకారం ఇప్పుడు రిజర్వాయర్ పనులు జరగడం లేదని రాబోయే రోజుల్లోప్రజలంతా మిమ్మల్ని నిలదీసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు. మాజీ మంత్రిని టిఆర్ఎస్ పార్టీని విమర్శించడం మానుకుని అభివృద్ధిపై దృష్టి సారించి మాకంటే ఎక్కువ నిధులు తీసుకొచ్చి పల్లెలను అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య ,మాజీ ఎంపిటిసి బెస్త గోపాల్ ,మన్యం గౌడ్ ,వెంకటేష్, కృష్ణయ్య, పలువురు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వేసవిలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి

●సీజీఎం వి.ప్రభాకర్

మాట్లాడుతున్న సీజీఎం ప్రభాకర్

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: వేసవిలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని సీజీఎం వి. ప్రభాకర్ అన్నారు.స్థానిక టి.జీఎస్. పి.డి.సి.ఎల్. నారా యణపేట జిల్లా పర్యవేక్షణ అధికారి వి. ప్రభాకర్ నేతృత్వంలో స్థానిక ఎస్.ఈ కార్యాలయంలో బుధవారం జిల్లాస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో పెరిగే విద్యుత్ డిమాండ్‌కు సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సిజీఎం ప్రభాకర్ సూచించారు. ముందస్తు ప్రణా ళికలో భాగంగా వేసవిలో పెరిగే విద్యుత్ వాడకం తట్టుకునే విధం గా అదనంగా స్థానిక ఎస్ఈ సంజీవరెడ్డి పవర్ ట్రాన్స్ ఫార్మర్స్ కోసం రూ.4 కోట్లు, 11 కే.వి. లైన్ నిర్మాణం కోసం రూ. 80 లక్షలు,33 కే.వి. లైన్ ఏర్పాటు కోసం రూ.30లక్షలు, నూతన డిటిఆర్ ఏర్పాటుకు రూ.4.5లక్షలు ప్రణాళికలు రూపొం దించారు. ఈ సమావేశంలో ప్రత్యేక చొరవ తీసుకుని విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా సరఫరా చేసేలా వనరులు సమ కూర్చు కోవాలని సి.జీ.ఎం. ప్రభాకర్ సూచించారు. 33/11 కె.వి.ఉప విద్యుత్ కేంద్రాల పనితీరును పర్యవేక్షించటం, నియం త్రికల ఓవర్ లోడ్ లేకుండానూతన నియంత్రికలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అలాగే 11 కే.వి విద్యుత్ తీగల ఆధిక లోడ్ లేకుండా విద్యుత్ నియంత్రికలు అవసరమైన చోట మార్చు టకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. వేసవి లో వినియో గదారులకునాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని అధికా రులకు వి.ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఈ సంజీవరెడ్డి,ఎమ్ఎన్‌పి డిఈశ్రీనివాస్, డిఈటి జీతేందర్, ఆపరేషన్ డిఈనర్సింహారావు,ఏడిఇ,ఏఈ, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

ప్రజలు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

అవగాహన కల్పిస్తున్న ఏఎస్సై

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : ప్రజలు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని దామరగిద్ద ఏఎస్సై అన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు బుధవారం దామరగిద్ద మండల కేంద్రంలో వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్సై అరుణ్ మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదు అన్నారు. సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురై అవకాశం ఉంటుందని, జాగ్రత్తగా వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగా అవకాశం ఉంటుంది అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానాతో పాటు జైలుకు పంపించడం జరుగుతుందన్నారు. మద్యపానం సేవించడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఏకువ ఉంది కాబట్టి వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెను. వాహనదారులు మెయిన్ రోడ్డు పై వాహనాలను పార్కు చేయరాదు. టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదు. ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను మరియు కూలీలను ఎక్కించుకోరాదు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలి. డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదు. రాష్ డ్రైవింగ్ చేయరాదు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ తిమ్మారెడ్డి, సిబ్బంది మొనప్ప, సురేందర్, సావిత్ర తో పాటు తదితరులు ఉన్నారు.

ఉత్తమ ఫలితాలను సాధించాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈఓ

మక్తల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: త్వరలో జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలను రాబట్టాలని, దీనికి గాను ఆయా పాఠశాలల విద్యార్థులకుసులభతరమైన పద్ధతుల్లో బోధించాలని మక్తల్ ఎంఈఓ అనిల్‌గౌడ్ అన్నారు. మక్తల్,మాగనూర్, కృష్ణా మండలా ల్లోని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు బుధవారం ప్రత్యేక సమావే శాన్ని నిర్వహించారు. అన్ని పాఠశాలల్లో 100శాతం ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో పద్యాలు ఉపాధ్యాయులు వెంకట రాములు, శంకర్, నర్సిరెడ్డి, జ్ఞానేశ్వరి, జి.నర్సింలు, వీణా దేవి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం

దన్వాడ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : మండల కేంద్రమైన ధన్వాడ శ్రీశ్రీశ్రీ త్రిలోకేశ్వర శివాలయంలో బుధవారం శివపా ర్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా కొనసాగింది. వేద మంత్రోచ్చరణల మధ్యశివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. అంతకు ముందు గ్రామంలో కలశం ఊరేగించారు. పురవీధుల గుండా భజనలు, సంకీర్తనలు, డప్పువాయిద్యాల మధ్య కలశం ఊరేగించారు. ఆలయ ఆవరణలో నిర్వహించిన స్వామివారి కళ్యాణంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శి ంచుకున్నారు.అదే విధంగా మహాపడి పూజ నిర్వహిం చారు. ఆలయఆవరణ ప్రాంతమంతా ఓంనమశ్శివాయ నామస్మరణతో మారుమ్రోగింది అనంతరం అన్నదానం నిర్వహించారు.

విద్యాశాఖమంత్రిని నియమించాలి

దన్వాడ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: రాష్ట్రంలో తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని పిడిఎస్‌యు జిల్లా కోశాది కారి మహేశ్ కోరారు. బుధవారం ధన్వాడలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఇన్నాళ్లుగా ఇంకా విద్యాశాఖ మంత్రిని ఏర్పాటు చేయకపోవడం విచిత్రంగా ఉంద న్నారు. పెండింగ్లో ఉన్న ఫీజు రియాంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలన్నారు. దీని వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.వచ్చే సెంబ్లీ సమావేశాల్లో విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, కురూమూర్తి, నరేష్, తిరుమలేష్ సురేష్, ప్రవీన్, రమేష్‌లు పాల్గొన్నారు.

1104 ట్రేడ్ యూనియన్ 75 వసంతాల సంబరాలు

బిజినేపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : ట్రేడ్ మార్క్‌గా విద్యుత్ రంగంలో నిలుస్త